

# మనం

చిత్తూరు | తిరుపతి

గురువారం 16, అక్టోబర్ 2025

4 పేజీలు




# అంతర్జాతీయ ఇంటర్నెట్ గేట్ వేగా ఏ.పీ..

**విశాఖ కేంద్రంగా గూగుల్ సేవలు...**

**వికసిత్ భారత్ దిశగా అడుగులు..**

**ఆవిష్కరణల రారాజు ఏపీ సీఎం చంద్రబాబు**

**ఏఐ హబ్ సాధకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్**

**దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వనున్న గూగుల్ రాక**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు...**

**ఏ.పీ. గూగుల్ మధ్య ఒప్పందం చారిత్రాత్మకమైనదన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు**

చిత్తూరు (15-10-25): విశాఖపట్టణంలో గూగుల్ అతి పెద్ద భారీ ఏఐ హబ్ ను ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ కీలకమైన అంతర్జాతీయ ఇంటర్నెట్ గేట్ వేగా రూపాంతం చెందనుందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. అంతేకాకుండా గూగుల్ సేవలకు విశాఖ కేంద్రంగా మారునుందని చెప్పారు. దీంతో దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేయనుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఏపీని ప్రపంచ చిత్రపటంలో నిలపడంతో పాటు, సంస్కరణల రారాజుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీర్తి గడించారని ఆయన తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ కు గూగుల్ ను తీసుకొచ్చి డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ దిశగా సరికొత్త అధ్యాయానికి నాంది పలకడంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు కీలక పాత్ర పోషించారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ కొనియాడారు. విశాఖలో ఏఐ డేటా హబ్ ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - గూగుల్ మధ్య ఢిల్లీలో జరిగిన ఒప్పందాన్ని చారిత్రాత్మక ఘట్టంగా బుధవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రకటనలో అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో తాను కూడా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ను ఏర్పాటు చేయడం ద్వారా ఆవిష్కరణలు, అవకాశాలకు ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర బిందువుగా మారనుందని, దేశానికే తల మానికం కానుందని తెలియజేశారు .గూగుల్ %వి%15 బిలియన్లు అంటే (సుమారు ?1,25,000కోట్ల) భారీ పెట్టు బడులతో విశాఖపట్నం ఇప్పుడు అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తోందన్నారు.



అమెరికా వెలుపల గూగుల్ అతి పెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏ వన్ హబ్బుగా వైజాగ్ రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో టెక్ దిగ్గజాలు తమ వ్యూహాలను మార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ మెగా ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగాను పరోక్షంగాను 1,88,000 ఉద్యోగాలు లభిస్తా యాని ఆయన పేర్కొన్నారు. క్లౌడ్ ఆర్కిటెక్టులు, ఎంటర్ప్రైస్ కస్టమర్ల కోసం గూగుల్ క్లౌడ్ సేవలను రూపొందించడం, క్లౌడ్ మౌలిక సదుపాయాలను ఆప్టిమైజ్ చేయడంతో పాటు సైబర్ సెక్యూరిటీ , డేటా గోప్యత.., భారతదేశపు డేటా సార్వభౌ మాధికారం , భద్రత అవసరాలకు కనుగుణంగా గిగావాట్ -స్కేల్ డేటా సెంటర్ భద్రతను పర్యవేక్షిస్తుందని ఎంపీ దగ్గుమళ్ళ వివరించారు. భారత్ లో ఆధునిక సాంకేతికత ,ఏఐ ఆవిష్కరణలు వేగవంతమవుతాయని, తద్వారా దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని అన్నారు. ఇంత భారీ ప్రాజెక్టు ఆంధ్ర ప్రదేశ్ కు రావడానికి సహకరించిన మోదీ ప్రభుత్వానికి ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కృతజ్ఞతలు తెలియజేశారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ దశాదిశను మార్చేందుకు గూగుల్ లాంటి సంస్థలను ఏపీకి రప్పించి, అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుకి ధన్యవాదాలు తెలిపా రాయన. ఏపీ, గూగుల్ మధ్య ఢిల్లీలో జరిగిన ఒప్పందం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు తన ఆంగ్ల భాష ప్రావీణ్యంతో సభికులను ఆకట్టుకోవడం.. తండ్రికి తగ్గ తనయుడిగా..తెలుగు ప్రజలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పై లోకేష్ బాబుకున్న చిత్తశుద్ధిని తెలియజేసిందన్నారు. రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టి, దీపావళి పర్వదినాన విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుతో తెలుగు ప్రజల్లో నూతన వెలుగులు నింపే దిశగా ముందుకు సాగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఈ సందర్భంగా అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# గూగుల్ సేవలు దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తుంది

**ఏ. పి. గూగుల్ మధ్య ఒప్పందం చారిత్రాత్మకమైనది**

**తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం కార్యదర్శి ఆనగల్లు మునిరత్నం**

పూతలపట్టు అక్టోబర్ 15 (మనం న్యూస్): గూగుల్ సేవలో దేశ వికసత్ భారత్ అడుగుల దశగా పయనిస్తుందని తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగ కార్యదర్శి ఆనగల్లు మునిరత్నం బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూవిశాఖపట్టణంలో గూగుల్ అతి పెద్ద భారీ ఏఐ హబ్ ను ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ కీలకమైన అంతర్జాతీయ ఇంటర్నెట్ గేట్ వేగా రూపాంతరం చెందనుందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం కార్యదర్శి ఆనగల్లు మునిరత్నం కొనియాడారు. గూగుల్ సేవలకు విశాఖ పట్టణం కేంద్రంగా మారునుందని చెప్పారు. దీంతో దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేయనుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఏపీని ప్రపంచ చిత్రపటంలో నిలపడంతో పాటు, సంస్కరణల రారాజుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచ ఖ్యాతి గడించారని ఆయన తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ కు గూగుల్ ను తీసుకొచ్చి డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ దిశగా సరికొత్త అధ్యాయానికి నాంది పలకడంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు కీలక పాత్ర పోషించారనిఆయన పేర్కొన్నారువిశాఖలో ఏఐ డేటా హబ్ ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - గూగుల్ మధ్య ఢిల్లీలో జరిగిన ఒప్పందం మంచి పరిణామణి అన్నారు రూ విశాఖలో గూగుల్ డేటా సెంటర్ను ఏర్పాటు చేయడం ద్వారా ఆవిష్కరణలు, అవకాశాలకు ఆంధ్ర ప్రదేశ్ కేంద్ర బిందువుగా మారనుందని, దేశానికే తల మానికం కానుందని తెలియజేశారు. గూగుల్ %వి%15 బిలియన్లు అంటే (సుమారు ?1,25,000కోట్ల) భారీ పెట్టుబడులతో విశాఖపట్నం ఇప్పుడు అంతర్జాతీయ దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. కంచిక తగ్గ తనయుడిగా నారా లోకేష్ గెలిచారని ఆయన అభినందనలు తెలియజేశారు అమెరికా వెలుపల గూగుల్ అతి పెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏ వన్ హబ్బుగా వైజాగ్ రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో టెక్ దిగ్గజాలు తమ వ్యూహాలను మార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ మెగా ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగాను పరోక్షంగాను 1,88,000 ఉద్యోగాలు లభిస్తాయాని ఆయన పేర్కొన్నారు. క్లౌడ్ ఆర్కిటెక్టులు, ఎంటర్ప్రైస్ కస్టమర్ల కోసం గూగుల్ క్లౌడ్ సేవలను రూపొందించడం, క్లౌడ్ మౌలిక సదుపాయాలను

3 లో

# 8 కోసం నవంబర్‌లో ఉద్యమం

**గుజ్జు యజమానులంటే ప్రభుత్వానికి భయమెందుకో.**

**మామిడి రైతుల ఆక్రందన సభలో వక్తలు....**




బంగారుపాళెం అక్టోబర్ 15 మనం న్యూస్:మామాడి రైతులకు ప్రభుత్వ నిర్ణయం మేరకు గుజ్జు యజమానులనుండి అందాల్సిన బకాయిలు కిలోకు 8రూపాయల చొప్పున 370 కోట్ల రూపాయలు చెల్లించే వరకు ఉద్యమం కొనసాగించాల్సిందేనని పలువురు నేతలు స్పష్టం చేశారు. బుధవారం బంగారు పాళ్యం,లో మామిడి రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆక్రందన సభలో తోతాపురి మామిడి రైతులకు (8ం4) 12 రూ. లలో 8 ఫ్యాక్టరీ తరపున చెల్లించి వుంటే మామిడి రైతులకు భరోసా వుండేదని రైతు నాయకులు పేర్కొన్నారు..టి. జనార్దన్ అధ్యక్షతన జరిగిన ఆక్రందన సభలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు నెలలకు మునుపే చెల్లించాల్సిన మామిడి బకాయిలు, ఆలస్యం కావడానికి ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. ఈ జిల్లా వాసి ముఖ్యమంత్రి కి చిత్తశుద్ధి వుంటే గుజ్జు యజమానులను కట్టడి చేయడం పెద్ద పనేంకాదని పేర్కొన్నారు.. రాజకీయ కారణాలతోనే నేడు గుజ్జు యజమానులే ప్రభుత్వాన్ని నియ ంత్రిస్తున్నారని పేర్కొన్నారు.. ర్యాంపులు 2,3 రూపాయల చెల్లించినా ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం దుర్మార్గం అన్నారు.రాష్ట్రం లో ఏపంటకూ గిట్టుబాటు బాట ధర అందడం లేదని,, మామిడి, టమాటా,, ఉల్లి, మిర్చి, వరితో సహా రైతులందరూ రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని అన్నారు. రైతులు పార్టీలకతీతంగా ఉద్యమించడం ద్వారానే గిట్టుబాటు ధర సాధిస్తామని పేర్కొన్నారు.. చిత్తూరు జిల్లా రైతాంగం ఆ దిశగా ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల సమస్యల పట్ల ఏమాత్రం చిత్త శుద్ధి లేదని గుజ్జు ఫ్యాక్టరీ వారికే అండగా ఉంటోందని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు మాట్లాడుతూ 2018 నుండి రైతు సంఘం ఆధ్వర్యం లో గుజ్జు ఫ్యాక్టరీల నిర్వాకంపై ఉద్యమిస్తూనే ఉన్నామని పేర్కొన్నారు. రైతు ఉద్యమాలకు కులం అడ్డుపెట్టుకొని రాజకీ యం చేయడం శాసనసభ్యునికి తగదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వాడా గంగరాజు మాట్లాడుతూ జిల్లాలో తయారయ్యే పల్ప్ ను స్థానికంగా టిటిడి ఇతర విద్యాసంస్థలకు సరఫరా చేస్తే రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మామిడి సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. జనార్ధన్ సి.మనీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆక్రందన సభ అడ్డుకునేందుకు గత నాలుగు వారం రోజులుగా స్థానిక శాసనసభ్యులు తీవ్రంగా ప్రయత్నిం చారని అయినా విజయవంతం చేసిన రైతన్నకి కృతజ్ఞతలు తెలిపారు. పూతలపట్టు నియోజకవర్గం లో 4 రూపాయల చొప్పున 75 కోట్లు మంజూరు అయినందుకు అభిషేకాలు చేయడం, గొప్ప కాదని ఎనిమిది రూపాయలు చొప్పున 150 కోట్లు సత్వరం మంజూరు చేయించాలని కోరారు.అలాగే మూడు జిల్లాల పరిధిలో నాలుగు లక్షల మంది రైతులకు 370 కోట్ల రూ సత్వరం మంజూరు చేయాలని వారు కోరారు. . ప్రభుత్వం నిబంధనలు పాటించని గుజ్జు ఫ్యాక్టరీల లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు పి. హేమలత మాట్లాడుతూ జిల్లాలో మామిడి రైతుల సమస్యల పరిష్కారంలో అన్ని పార్టీ ల సహకారంతో సంఘటితంగా ఉద్యమిస్తున్నామని ఇందులో కుల,మత బేధాల ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి ఎనిమిది రూపా యలు చెల్లించే విషయంలో గట్టిగా నిలబడాలన్నారు. ఉపాధ్య క్షులు బి మురళి మాట్లాడుతూ ఉద్యమకారాచరణ భవిష్యత్ కర్తవ్యాలపై విశదీకరించారు. ఈ సమావేశంలో ఏఎస్ఎఫ్ జాతీయ నేత శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేంద్ర,కోశాధికారి సంజీవరెడ్డి ఉపాధ్యక్షులు మునిరత్నం నాయుడు,ఉపమాపతి నాయుడు కార్యదర్శులు బి. శ్రీనివాసులు, మోహన్ రెడ్డి, సందీప్ రెడ్డి, ఓబుల్ రాజు,వైసీపీ నేత రవి, చెంగల్రాయ రెడ్డి, ప్రభాకర్, సురేందర్ రెడ్డి, విజయకుమార్, పూర్ణ చంద్ర రెడ్డి,ప్రకాష్,రాజశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..

# రైతు మహిళలతోనే రామరాజ్యం ..! : విన్స్ డైరెక్టర్ మీరా రాఘవేంద్ర

**సాధికారతను సాధించాలి- తాశీల్దార్ భాగ్యలక్ష్మి**

**జాతీయ రైతు మహిళా దినోత్సవంలో సంఘటితమైన మహిళా మణులు**

చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 15 మనం న్యూస్: రైతు మహిళలుతోనే రామ రాజ్యం సాధ్యమవుతుందని విన్స్ డైరెక్టర్ మీరా రాఘవేంద్ర అభిప్రాయపడ్డారు .మంగళవారం చిన్నగొట ్టిగల్లులో విన్స్ డైరెక్టర్ మీరా రాఘవేంద్ర ఆధ్వక్షతన జాతీయ రైతు మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విన్స్ సంస్థ డైరెక్టర్ మీరా రాఘవేంద్ర మాట్లాడుతూ రాజ్యంలో ప్రజలు సుభీక్షంగాను, శుభోజ్యంగాను ఉండాలంటే ప్రతి మహిళా రైతుగా మారాల్సిందేనని అన్నారు. నేడున్న పోటీ ప్రపంచంలో మగ వారికి దీటుగా మహిళలు అన్ని రంగాలలో మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారని అన్నారు. సామాన్య మధ్యతరగతి కుటుంబాల పేద మహిళలను, కూలీలుగా కాకుండా రైతులనుగా గుర్తిస్తే,ఆత్మ గౌరవంతో అభివృద్ధిని సాధిస్తారని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని బలమైన ఆర్థిక పునాదులుగా మారి, తమ కుటుంబాలను అభివృద్ధి దిశగా నడిపించాలని కోరారు. తాశీల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించినప్పుడే సాధికార సాధ్యమవుతుంది అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని కోరారు. విన్స్ సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ రహమ్ తుల్లా మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు పేరిట ఇంటి పట్టాలు,భూపట్టాలు పంపిణీ చేయాలని కోరారు. తద్వారా రైతు మహిళలకు బ్యాంకు రుణాలు అందుతాయని తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో తాసిల్దార్ భాగ్యలక్ష్మి చూపుతున్న చొరవ అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మహిళలు కేక్ ను కట్ చేసి ఒకరికొకరు పంచిపెట్టుకొని తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సతీష్ కుమార్ పశు వైద్యాధికారి స్రవంతి, అగ్రికల్చర్ పురుషోత్తం హరిబాబు నీరజ చంద్రిక శకుంతల దేవకీదేవి శ్రీదేవి ఈశ్వరమ్మ కమలమ్మ చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.






## కల్తీ మద్యంపై రోడ్డెక్కిన వైఎస్ఆర్‌సీపీ నేతలు

**కూటమి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు**

**మద్యం కుంభకోణంపై సీబీఐ దర్యాప్తు చేయాలి**

**పెద్దిరెడ్డి, భూమనలతో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి హాజరు**

తిరుపతి అక్టోబర్ 15 మనం న్యూస్:కల్తీ మద్యంపై వైఎస్ఆర్సీపీ నేతలు రోడ్డెక్కారు.. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.. మద్యం కుంభకోణంపై సీబీఐ దర్యాప్తు చేయాలి.. మాజీ మంత్రి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు భూమనలతో పాటు జిల్లా వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు హాజరయ్యారు. " కల్తీని ప్రశ్నిస్తే ఉలుకు.. నిలదీసే వైసీపీ అంటే బాబుకు వణుకు.. ప్రభుత్వమే మద్యం దొంగ.. కూటమి పాలనలో సత్యానికి ముసుగు.. సమాజానికి చేటు.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తిరుపతి జిల్లాకు చెందిన పార్టీ ముఖ్యనేతలు, నియోజకవర్గాల సమన్వయకర్తలు తరలి రావడంతో వారి వెంట వచ్చిన జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు తరలివచ్చారు.




## నగరపాలక సంస్థలో ఘనంగా ఆయుధ పూజ

తిరుపతి నగరపాలక కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఘనంగా ఆయుధపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్. మౌర్య, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నారాయణ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్, అధికారులు పాల్గొని వాహనాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయదశమి సందర్భంగా నగరపాలక సంస్థలో అన్ని వాహనాలకు, మూడు కోట్ల రూపాయలతో కొనుగోలు చేసిన వాహనాలకు పూజలు నిర్వహించి ప్రారంభించామని తెలిపారు.రోడ్ రిపేర్ మిషన్, లాడర్, ఇంటింటి చెత్త సేకరణకు విజయదశమి లో మనం వినియోగించే పనిముట్లు, యంత్రలకు పూజలు నిర్వహిస్తామని తెలిపారు. మనం చేసే పనుల్లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విజయాలు చేకూర్చాలని అమ్మవారిని ప్రార్థిస్తామని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్లో అవార్డులు సాధించించడం సంతోషమని అన్నారు. కమిషనర్ తో పాటు అధికారులు, సిబ్బంది బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ కింద జెసిబి లు, లాడర్, ఇంటింటి చెత్త సేకరణకు మూడు ఆటోలు, రోడ్ రిపేర్ మిషన్ కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. నగరంలో పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసిమ్, డి ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు కబడ్డీ జట్ల ఎంపిక.




చౌడేపల్లి అక్టోబర్ 15 మనం న్యూస్: మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల ఉన్నత పాఠశాలలో ఈనెల 17న కబడ్డీ జట్ల ఎంపికను నిర్వహిం స్తున్నట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు రేణుక తెలిపారు ఎస్ జి ఎఫ్ ఐ క్రీడల్లో భాగంగా పలమనేరు డివిజన్ స్థాయిలో అండర్ 14 17 బాల బాలికల కబడ్డీ టోర్నమెంటు ఎంపిక నిర్వహించబడుతుందన్నారు ఈ పోటీలో పలమనేరు డివిజన్ కు సంబంధించిన పది మండలాల నుంచి 44 జట్టులో పాల్గొంటారని తెలియజేశారు అండర్ 17 బాల బాలికలు 55 కిలోలు లోపు బరువు కలిగి ఉండాలని అదేవిధంగా అండర్ 14 బాలురు 51 కిలోలు బాలికలు 48 కిలోలు లోపు బరువు కలిగి ఉండాలన్నారు అలాగే వారిని తీసుకువచ్చే ట్రైన్ మేనేజర్లు తప్పనిసరిగా ఫామ్ ఏ మిడ్ డే మీల్స్ అక్విటెన్స్ తప్పకుండా తీసుకురావాలని తెలియజేశారు ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజేంద్ర బాబు మండల కోఆర్డినేటర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## తిరుపతిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి


**రామచంద్రారెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు**



బంగారుపాలెం అక్టోబర్ 15 మనం న్యూస్: తిరుపతిలో మాజీ మంత్రి వర్యులు. పుంగనూరు. శాసన సభ సభ్యులు, రీజనల్ కోఆర్డినేటర్ పెద్దలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా తిరుపతి కార్యాలయం లో కలసిన రాష్ట్ర పాల ఏకరి విభాగం అధ్యక్షులు ఎం. బి .కుమార్ రాజా,బంగారుపాళ్యం మండల కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి,వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి,రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి అమర్నాథ్, రాష్ట్ర సోషియల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి,జిల్లా ట్రేడ్ యునియన్ కార్యదర్శి రఘుపతి రాజు, నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు పాలాక్షిరెడ్డి, మండల యువత అధ్యక్షుడు గజేంద్ర, తదితర నాయకులు కలిసారు..

## ప్రజల ఎలాంటి ఆపద ఉన్న మొదటి సమాచారం పోలీసులకు ఇవ్వండి

**ఎస్ఆర్ పురం ఎస్ఐ సుమన్**




ఎస్ ఆర్ పురం అక్టోబర్ 15 మనం న్యూస్...ప్రజలు ఎలాంటి ఆపదలో ఉన్న పోలీసు శాఖకు సమాచారం ఇవ్వాలని ప్రజల భద్రతనే పోలీస్ బాధ్యత అని ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత చెడు అలవాట్లు నేర్చుకోవద్దని,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆదర్శంగా నిలువాలన్నారు. ప్రజలకు ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కానీ,112 కానీ ఫోన్ చేస్తే అందుబాటులో ఉండి న్యాయం చేస్తామని అన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ప్రజలు అందరూ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఎస్ఆర్ పురం మండలంలో నెంబరు ప్లేటు లేకుండా,నెంబరు మార్చి వాహనాలు నడపరాదని. ప్రతీ ఒక్కరు నెంబరు ప్లేటు పెట్టకుని, హెల్మెట్ పెట్టుకుని లైసెన్స్, ఇన్సూరెన్స్ ఉంచుకుని ఆర్టీఏ నిబంధనల ప్రకారం వాహనాలు నడపాలని ఆయన సూచించారు. శాంతి భద్రతలపై పోలీసులు దృష్టి సారించారు. మండల ప్రజలందరికీ మెరుగైన పోలీసు సేవలను అందించి శాంతి భద్రతలను కాపాడేందుకు 24 గంటల పాటు నిరంతరం శ్రమిస్తున్నారు. మండలంలో ఎక్కడైనా కోడిపందేలు ఆడినా,జూదం ఆడినా సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే రీచ్ నుండి ఇసుక తోలే ఓనర్లు ట్రాక్టర్ మరియు ట్రాలీ రెండు నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని డ్రైవింగ్ లైసెన్స్,ఆర్సిబుక్,ఇన్సూరెన్స్,పొల్యూషన్ లాంటివి ఓనర్లు ట్రాక్టర్లులో పెట్టుకోవాలని బండి నడిపే వ్యక్తికి 18 సంవత్సరాలు నిండి ఉండాలని ఎస్సై సుమన్ హెచ్చరించారు.

## డాక్టర్ వైయస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ దశ జీఎస్టీ 2.0 అవగాహన కార్యక్రమం




వెదురుకుప్పం, మనం న్యూస్ అక్టోబర్ 15 వెదురుకుప్పం మండలం కేంద్రంలో డా. వై.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,వెదురుకుప్పంలో జీఎస్టీ 2.0 రెండవ దశ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.అన్నపూర్ణ శారద అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థుల్లో పన్నుల విధానం, జీఎస్టీ ప్రాముఖ్యత, ప్రభుత్వ ఆర్థిక విధానాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాణిజ్య విభాగాధిపతి జీఎస్టీ 2.0 యొక్క కొత్త మార్పులు, వ్యాపార వృద్ధి పై దాని ప్రభావం, డిజిటల్ ట్యాక్స్ వ్యవస్థ సౌలభ్యాల సౌలభ్యాల గురించి ఎకనామిక్స్ లెక్చరర్ డాక్టర్.డి లావణ్య కుమారి, వివరించారు. అనంతరం విద్యార్థుల కోసం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు మరియు ఫోటో ప్రదర్శనలు కూడా నిర్వహిం చబడ్డాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. చివరగా కళాశాల ప్రాంగణం నుండి భారతం మిట్ట సర్కిల్ వరకు జిఎస్టి 2.0పై నినాదాలతో మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ సమన్వయకర్త, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## విశాఖ కేంద్రంగా గూగుల్ సేవలు.. ఏపీకి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్.

**ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



చిత్తూరు : ఏపీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారే బ్రాండ్ అంబాసిడర్ అని.. నాడు హైదరాబాదును సాఫ్ట్వేర్ రంగంలో ప్రపంచ స్థాయిలో నిలబెట్టారు.. నేడు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంను ప్రపంచ స్థాయి నగరంగా నిలబెట్టేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. విశాఖపట్నంలో ఒక గిగావాట్ (%+ఔ%) హైపర్స్కల్ డేటా సెంటర్ క్యాంపస్ ను అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడంపై బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గూగుల్ రాకతో వైజాగ్ ఏఐ సిటీగా రూపాంతరం చెందుతుందన్నారు. రాష్ట్రానికి భారీ ఆదాయంతో పాటు యువతకు 1.88 లక్షల ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం చొరవతో, వైజాగ్ లో ఏర్పాటు చేస్తున్న ఏఐ సిటీకి దాదాపు 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుందని, ఆసియాలో గూగుల్ చేపట్టిన అతిపెద్ద ప్రాజెక్టులలో ఒకటిగా విశాఖపట్నం నిలుస్తుందన్నారు.

## పాడి రైతుల సంక్షేమమే శ్రీజ డైరీ ప్రధాన లక్ష్యం

**శ్రీజ డైరీ పాల ఉత్పత్తిదారుల మహిళలకు మిక్సీలు అందజేస్తున్న మేనేజర్ కుమార్ రాజు**



ఎస్ ఆర్ పురం అక్టోబర్ 15 మనం న్యూస్: పాడి రైతుల సంక్షేమమే శ్రీజ డైరీ ప్రధాన లక్ష్యమని శ్రీజ డైరీ కార్వేటినగరం ఏరియా మేనేజర్ కుమార్ రాజ తెలిపారు. కార్వేటనగరం మండలంలో బీఎంసీయూ పరిధి లో పాలమిత్ర వారికి దీపావళి పండుగ సందర్భంగా మిక్సిలు బహుమతి గా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ కుమార్ రాజ పాడి రైతులకు , పశువులకు కలిగే ప్రయోజనాలు గురించి శ్రీజ డైరీ వలన ప్రయోజనాలను వివరించారు. సూపర్వైజర్ నరసింహ రెడ్డి మరియు రవి రాజు పాడి రైతుల సంక్షేమం లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు. వెటర్నరీ అసిస్టెంట్ రూపస్ పశువుల ఆరోగ్య రక్షణ గురించి వివరించారు. టెక్నీషియన్ గోపి పాలసీకరణ పరికరాల శుభ్రత గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాడి రైతులు సిబ్బందులు పాల్గొన్నారు..

## దెబ్బతిన్న హంద్రీ - నీవా కాలువ



బి.కొత్తకోట అక్టోబర్ 15 మనం న్యూు : తంబళ్లపల్లి నియోజకవర్గం, బి కొత్తకోట మండలం,గట్టు గ్రామంలో గుండ్లపల్లి దగ్గర హంద్రీ - నీవా కాలువ తెగింది. దీంతో ఉచోళపల్లి చెరువుకి కృష్ణా జలాలు చేరుతున్నట్లు స్థానికులు తెలిపారు. మంగళవారం రాత్రి పిడుగులు,ఉరుములతో కూడిన భారీ వర్షాలకి తరిగోడు దగ్గర ఉన్న పంప్ హౌస్ కి విద్యుత్ అంతరాయం ఏర్పాడింది. నీరు పంపింగ్ కాకపోగా,నీరు రివర్స్ ఫ్లోయింగ్ వలన హంద్రీ నీవా కాలువ కాంక్రీటు లైనింగ్ తెగింది. దీంతో నీటి వృధాగా పోతున్నట్లు స్థానికులు తెలిపారు. అధికారులు స్పందించి హంద్రీ - నీవా కాలువకు మరమ్మత్తులు చేపట్టి,నీటి వృధాను అరికట్టాలని కోరారు.

## మామిడి రైతులకు కిలోకు రూ.4 చొప్పున ప్రోత్సాహక నగదును అందించిన రాష్ట్ర ప్రభుత్వం

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



(చిత్తూరు, అక్టోబర్ 15 మనం న్యూస్):లి జిల్లాలోని మామిడి రైతులకు కిలోకు రూ.4 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహక నగదును అందించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో ఉమ్మడి జిల్లాలోని 37,881 మంది బ్యాంకు ఖాతాల్లో రూ.172.84 కోట్లు జమ చేసిందని, మామిడి రైతులకు కిలోకు రూ.4 చొప్పున టన్ను మామిడి కాయలకు ప్రోత్సాహక నగదు ఇచ్చిన ఘనత ప్రభుత్వానిదని, అర్హత ఉన్నా నగదు జమ కాని రైతులు ఈ నెల 30వ తేదీలోగా ఆయా మండల రైతు సేవా కేంద్రాలు, ఉద్యాన శాఖ కార్యాలయాల్లో వినతులు ఇవ్వాలన్నారు. ఏదైనా సందేహాలు ఉంటే 08572-242777 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించి వివరాలు తెలుసుకోగలరని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పై ప్రకటనలో తెలిపారు.

## సూపర్ జీఎస్టీ. సూపర్ సేవింగ్‌పై శుక్రవారం పూతలపట్టు లో ర్యాలీ!

పూతలపట్టు అక్టోబర్ 15 (మనం న్యూస్): సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ పై శుక్రవారం ఉదయం 11 గంటలకు నియోజకవర్గ కేంద్రమైన పూతలపట్టులో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో బుధవారం తెలియజేశారు ఈ కార్యక్రమం రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ హాజరు అవుతారని తెలియజేశారు11 గంటల సమయంలో పూతలపట్టు పురవీధుల గుండా ర్యాలీ ఉంటుందని వాళ్ళు తెలియజేశారుఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఎంత నివందని తెలియజేశారుఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, పత్రికా విలేఖరులు, ఎలెక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సోషియల్ మీడియా ప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలియజేశారు

## మండలంలో 13 మంది ఉపాధ్యాయులు నియామకం.



చౌడేపల్లి అక్టోబర్ 15 మనం న్యూస్: మండలంలో నూతనంగా 13 మంది ఉపాధ్యాయులు నియమించబడ్డారు ఇటీవల జరిగిన డీఎస్సీలో మండలానికి 13 మంది ఉపాధ్యాయులను కేటాయించినట్లు ఎంఈఓ కేశవరెడ్డి తెలిపారు దీంతో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ భర్తీ జరిగినట్లు అయింది కాగా మరిన్ని పాఠశాలల్లో ఏకోపాధ్యాయ బడులు ఉన్నా యని వాటిని సైతం ప్రభుత్వం భర్తీ చేస్తుందన్న ఆశాభావంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉన్నారు

## ఘనంగా ప్రపంచ విద్యార్థుల దినోత్సవం మరియు ఏపీజే అబ్దుల్ కలాం జయంతి.




కలికిరి అక్టోబర్ 15 మనం న్యూస్ :వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మలతోటి నరేష్ ఆధ్వర్యంలో కలికిరి శ్రీనివాస కళాశాలలో బుధవారం ప్రపంచ విద్యార్థుల దినోత్సవం మరియు ఏపీజే అబ్దుల్ కలామ్ 94 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం 94 వ జయంతి సందర్భంగా ఐక్యరాజ్యసమితి ప్రపంచ విద్యార్థి దినోత్సవంగా ప్రకటించడం హర్షించదగ్గపరిణామమన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని మారుమూల ప్రాంతమైన రామేశ్వరం లో 1931, అక్టోబర్ 15న జన్మించారని తెలిపారు. ఈయన చిన్నతనంలో పేపర్ బాయ్ గా పనిచేశారని తెలిపారు. అతి సామాన్య జీవితం గడిపారని అన్నారు. ఉన్నత చదువులు చదివి శాస్త్రవేత్త గా దేశానికి సేవలందించారని అన్నారు. అనంతరం ఆయన శ్రమ నిబద్ధత నిజాయితీ కష్టించి తత్వం తో దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని అన్నారు. ఆయన శ్రమ నిజాయితీ నిబద్ధత నిరంతరం కష్టించే తత్వం నిరాడంబరత దేశ యువతకు ఆదర్శమన్నారు. 1.కలలు కనండి%ౕ%వాటిని సాకారం చేసుకోండి. 2.కష్టాలు నిన్ను నాశనం చేసేకి రాలేదు%ౕ%నీ శక్తి సామర్థ్యాలను బయటకు తీసి నిన్ను నువ్వు నిరూపించుకునేందుకు వచ్చాయి%ౕ%కష్టాలకు కూడా తెలియాలి%ౕ%నిన్ను సాధించడం కష్టమని%ౕ%. కష్టాలు ఎదురైనప్పుడే మనిషికి విజయం విలువ ఏంటో తెలుస్తుంది. 3.విజయం అంటే%ౕ%! మీ సంతకం ఆటోగ్రాఫ్ గా మారడమే అని తెలియజేసారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, పేదరికంను తన పట్టుదల, దీక్షతో జయించిన మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలాం. వీధి దీపాల కింద చదువుకుంటూ, తాను చిన్నతనంలో కన్న కలలను సాకారం చేసుకోవడానికి అహర్నిశలు కష్టపడి తన భవిష్యత్తును అందరికీ ఆదర్శప్రాయంగా మార్చి చూపించిన గొప్ప దార్శనికుడు. ఉన్నత చదువులతో ఇంజనీర్ , శాస్త్రవేత్తగా, భారతదేశం గర్వించే గొప్ప కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దేశ రక్షణ వ్యవస్థకు ఆధునిక శాస్త్ర సాంకేతికతను ఊతంగా అందించి, మిస్సైల్ మ్యాన్గా అందుకున్న గొప్ప వ్యక్తి. కీర్తిని ప్రపంచ దేశాల సరసన అణ్వస్త్రదేశంగా భారత్ను నిలబెట్టి, ఎటువంటి అంతర్జాతీయ శక్తుల ఒత్తిళ్లకు తలొగ్గం అని చాటిచెప్పడంలో అబ్దుల్ కలాం కృషి మరువలేనిది. ఆయన దేశానికి అందించిన సేవలకు రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవి ఆయనను అలంకరించింది. రాష్ట్రపతిగా ఆయన దేశంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రపతిగా పదవీకాలం పూర్తి అయిన తరువాత ఒక గురువుగా విద్యార్థులకు జ్ఞానాన్ని అందించాలనే సంకల్పంతో పనిచేశారు. క్రమశిక్షణ, దేశభక్తి, విజయాన్ని సాధించాలనే సంకల్పాన్ని యువతలో పెంపొందించేందుకు ఆయన చేసిన రచనలు కూడా స్ఫూర్తిదాయకం.. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస కళాశాల అధ్యాపకులు ఖదీర్, రవికుమార్ , విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గూగుల్ సేవలు దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

ఆప్టిమైజ్ చేయడంతో పాటు సైబర్ సెక్యూరిటీ , డేటా గోప్యత.., భారతదేశపు డేటా సార్వభౌమాధికారం , భద్రత అవసరాలకు కనుగుణంగా గిగావాట్ -స్కేల్ డేటా సెంటర్ భద్రతను పర్యవేక్షిస్తుందని ఆయన వివరించారు. భారత్ లో ఆధునిక సాంకేతికత ,ఏఐ ఆవిష్కరణలు వేగవంతమవుతాయని, తద్వారా దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ దశాదిశను మార్చేందుకు గూగుల్ లాంటి సంస్థలను ఏపీకి రప్పించి, అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు తన ఆంగ్ల భాష ప్రావీణ్యంతో సభికులను ఆకట్టుకోవడం.. తండ్రికి తగ్గ తనయుడిగా..తెలుగు ప్రజలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పై లోకేష్ బాబుకున్న చిత్తశుద్ధిని తెలియజేసిందన్నారు.



## ముమ్మరంగా సాగుతున్న శ్రీ ధర్మరాజుల స్వామి దేవాలయం పనులు

శాంతిపురం మండలం అక్టోబర్ 15 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మరియు పలువురు ముఖ్య నాయకుల చొరవతో మండలంలోని పార్టీ ముఖ్య నాయకుల సహకారం తో 5,35,00,000 ( ఐదు కోట్ల ముప్పై ఐదు లక్షల రూపాయలు) తో కర్లగట్ట గ్రామం లో శ్రీ ద్రౌపతి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి దేవస్థానం దేవాలయ అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి అని, దేవాలయ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతల ను సమన్వయ కమిటీ కన్వీనర్ ఆర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి కారకులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎప్పుడు కృతజ్ఞతగా ఉంటామని కర్లగట్ట గ్రామస్తులు తెలిపారు.

## చిత్తూరు పట్టణంలో ఈ నెల సూపర్ జి ఎస్ టి అవగాహన ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించా

**జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్**



(చిత్తూరు, అక్టోబర్ 15 మనం న్యూస్):లి చిత్తూరు పట్టణంలో ఈ నెల సూపర్ జి ఎస్ టి అవగాహన ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. బుధవారం చిత్తూరు పట్టణంలో జిల్లా రెవెన్యూ అధికారి వారి కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ... కమర్షియల్ ట్యాక్స్ ఆధ్వర్యం ఏర్పాటు చేసిన సూపర్ జి ఎస్ టి – సూపర్ సేవింగ్ పై జిల్లాలో విస్తృతంగా అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం సామాన్య మానవుడికి మేలు కలిగేలా జి ఎస్ టి 2.0 ద్వారా పన్ను విధానంలో సంచాలనాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహించమన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కల్గించే విధంగా జివిస్టి శ్లాబులను ప్రభుత్వం సవరించిందని, దీనిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ శాఖ అధికారి టెలికాన్ కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు. ఈ నెల 19 వ తేదీన జ్యోతిరావు పూలే భవనం నందు ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా వ్యవసాయ, పరిశ్రమల, కార్మిక, మున్సిపాలిటీ, పంచాయతీ, జిల్లా పర్యాటక, క్రీడా, విద్యుత్, వైద్య, విద్య, డిఆర్డిఏ, మెప్మా శాఖలు స్టాల్స్ నిర్వహిస్తారని తెలిపారు.

## దేశగొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు అబ్దుల్ కలాం



బి.కొత్తకోట అక్టోబర్ 15 మనం న్యూస్ : దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాం రెడ్డి మరియు వైసిపి పట్టణ కన్వీనర్ సి.ఆర్ చిన్నికృష్ణ పేర్కొన్నారు. అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలను బుధవారం స్థానిక బైపాస్ రోడ్డు నందు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుమ్మడికాయల చాంద్ బాషా మాట్లాడుతూ మాట్లాడుతూ దేశం గర్వించదగిన గొప్ప వ్యక్తుల్లో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఒకరని,శాస్త్రవేత్తగా,రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన ఆయన అసలైన భారత రత్నమని కొనియాడారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శం అని,ఒక సామాన్య కుటుంబంలో జన్మించి రాష్ట్రపతిగా ఎదిగిన కలామ్..అత్యున్నత పదవిలోనూ నిరాండబరమైన జీవితాన్ని గడిపారన్నారు. కలాం..రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చారని,పదవీ కాలం పూర్తయ్యాక విశ్రాంతి తీసుకోకుండా..తనకు ఇష్టమైన బోధన పట్ల మక్కువ చూపారన్నారు. ప్రతి విద్యార్థి ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కంచి సురేందర్ రెడ్డి,బి.సి కాలనీ బావాజాన్, శ్రీకుర్తి శంకర్ రెడ్డి,బొంబాయి మోదిన్, కాలవపల్లి రామమూర్తి (బిట్కాయిన్) ముష్షిద్, రఫీ, డ్రైవర్ రామంజి, తదితరులు పాల్గొన్నారు అలాగే వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యన్ క్రిష్ణారెడ్డి సకలా సాంబశివయ్య, నాగభూషణం ,ఓలేటి ప్రసాద్, వాకా హరునాథ్ రెడ్డి, దేసు నరసింహులు, సైపుల్లా, దేసు నందని తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్: బి.కొత్తకోటలో అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం నిర్వహించిన ఫోటో.బికేకే(01)

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులు ఇంట విషాదం..!

**నివాళులు అర్పించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి..!**



చంద్రగిరి అక్టోబర్ 15 మనం న్యూస్:చంద్రగిరి పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులు ఇంట విషాదం చోటు చేసుకుంది. ఆ విషయం తెలుసుకున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు అర్పించారు. చంద్రగిరి రెడ్డివీధికి చెందిన నారంగారి సిద్ధమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె భౌతిక కాయానికి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిద్ధమ్మ కుమారుడు నారంగారి మదన్ మోహన్ రెడ్డిని పరామర్శించారు. చంద్రగిరికి చెందిన వైఎస్ఆర్ సీపీ బీసీ నేత పండ్లూరి మునిరత్నం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

# అక్టోబరు 22 నుంచి నవంబరు 20వ తేదీ వరకు

**శ్రీకపిలేశ్వరాలయంలో కార్తీకమాస విశేష పూజ హోమ మహోత్సవాలు**




తిరుపతి(టిటిడి), అక్టోబర్ 15,మనం న్యూస్ : పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని లోక కల్యాణం కోసం తిరుపతిలోని శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో అక్టోబరు 22 నుంచి నవంబరు 20వ తేదీ వరకు నెల రోజుల పాటు విశేషపూజ హోమ మహోత్సవాలు జరుగనున్నాయి. అక్టోబరు 22వ తేదీన హోమ మహోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగనుంది. అక్టోబరు 22 నుంచి 23వ తేదీ వరకు మొదటగా శ్రీగణపతిస్వామివారి హోమం, అక్టోబరు 24 నుండి 26వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్యస్వామివారి హోమం, అక్టోబరు 27న శ్రీదక్షిణామూర్తి స్వామివారి హోమం, అక్టోబరు 28న శ్రీ నవగ్రహ హోమం జరుగనున్నాయి. అదేవిధంగా అక్టోబరు 29న శ్రీకాలభైరవ స్వామివారి హోమం, అక్టోబరు 30 నుంచి నవంబరు 7వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారి హోమం(చండీహోమం), నవంబరు 8 నుంచి 18వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారి హోమం(రుద్రహోమం), నవంబరు 19న ధర్మశాస్త్ర హోమం, నవంబరు 20న శ్రీచండికేశ్వరస్వామివారి హోమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు (ఇద్దరు) రూ.500/- చెల్లించి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ హోమాల్లో పాల్గొనే గృహస్తులు కచ్చితంగా సంప్రదాయ వస్త్రధారణలో రావాల్సి ఉంటుంది. ఈ హోమాల్లో భాగంగా అక్టోబరు 27న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారి కల్యాణం, నవంబరు 18న మాస శివరాత్రి నాడు శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం జరుగనున్నాయి. గృహస్తులు (ఇద్దరు) రూ.500/- చెల్లించి ఒక్కో కల్యాణంలో పాల్గొనవచ్చు.

**హోమ మహోత్సవాలకు విశేష ఆదరణ :**

శ్రీ కపిలేశ్వరాలయంలో టీటీడీ నిర్వహిస్తున్న హోమ మహోత్సవాలకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. 2012వ సంవత్సరంలో ఈ హోమాలను టీటీడీ ప్రారంభించింది. ఈ హోమాల్లో పాల్గొంటున్న భక్తుల సంఖ్య ప్రతి ఏడాదీ పెరుగుతోంది. ఈ హోమాలను సొంతంగా చేయించుకోవాలంటే ఖర్చుతో కూడుకున్న పనికావడంతో భక్తుల సౌకర్యార్థం సామూహికంగా ఈ హోమాలను టీటీడీ నిర్వహిస్తోంది.

## వ్యర్థమే వనరు - సర్క్యులర్
# ఎకానమీ ద్వారా పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

**సర్క్యులర్ ఎకానమీ పై విస్తృత ప్రచారం చేయాలి : ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మెన్ కృష్ణయ్య**

**తిరుపతి జిల్లాలో సర్క్యులర్ ఎకానమీ ఎకో సిస్టమ్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభం: జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



తిరుపతి, అక్టోబర్ 15 : సర్క్యులర్ ఎకానమీ పై విస్తృత ప్రచారం చేయాలి అని, వ్యర్థమే వనరు %-% సర్క్యులర్ ఎకానమీ ద్వారా పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మెన్ కృష్ణయ్య తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ మరియు వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025%-%30 పై బ్రెయిన్ స్టార్మింగ్ సెషన్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మెన్ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ మౌర్య, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ రాజశేఖర్ తో జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మెన్ మాట్లాడుతూ.. ఇంత అందమైన జిల్లా కలెక్టరేట్, తిరుపతి నగర అభివృద్ధి, సర్క్యులర్ ఎకానమీ దిశగా తీసుకుంటున్న అడుగులు చూసి సంతోషంగా ఉందన్నారు. . మనం ప్రతి వస్తువుని వ్యర్థం (%ఝూర్వ%) అని కాకుండా వనరుగా (%=వంశీబతీఎవ%) చూడాలి," అని పేర్కొన్నారు. పట్టణాల వ్యర్థ నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలని వాటిని సరైన విధంగా రీసైకిల్ చేయడం అవసరమని తెలిపారు. ఇటుకలు, ఇసుక, కంకర వంటి పదార్థాలుగా మళ్లీ వాడుకోవచ్చు. మన రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ముందడుగు వేసి రీసైక్లింగ్ పాలసీని రూపొందించింది. ఇది దేశంలోనే మొదటి రాష్ట్రంగా గుర్తింపు పొందిందని అన్నారు. చికెన్, ఫిష్ షాప్స్ లో వచ్చే వ్యర్థాలను ఫిష్ మీల్ లేదా ప్రోటీన్ ఫీడ్ గా మరియు రొయ్యల వ్యర్థాల నుంచి కైటిన్ అనే విలువైన పదార్థం తీసి ఆరోగ్య ఉత్పత్తుల్లో వాడుతున్నారు. "సర్క్యులర్ ఎకానమీ అంటే వ్యర్థం అనేదే ఉండకూడదని ప్రతి వస్తువును తిరిగి వాడటం, పునర్నియమించడం (%=వబంవ, =వఎఎశ్రీవ, =వశీజవతీ%) మన బాధ్యత అని దీని వల్ల ఆర్థికాభివృద్ధి, ఉద్యోగావకాశాలు, పర్యావరణ పరిరక్షణ ఈ మూడు లక్ష్యాలు సాధ్యమవుతాయన్నారు. వెటర్నరీ యూనివర్సిటీ, అగ్రికల్చరల్ యూనివర్సిటీలు పౌల్ట్రీ వేస్ట్ లేదా వ్యవసాయ వ్యర్థాలపై పరిశోధన చేసి, రైతులకు ఉపయోగపడే మోడల్స్ సృష్టించాలి," అని సూచించారు. "ప్రతి మనిషి తన ఇంటి ముందు చెత్త వేయకూడదని, 'స్వచ్ఛతే స్వస్థతకు మార్గం' అనే భావనను మనమందరం మనసులో నిలుపుకోవాలని, పాఠశాల స్థాయిను ంచే ఈ చైతన్యం పెంచాలి అని ఆయన పిలుపునిచ్చారు. సర్క్యులర్ ఎకానమీని సమగ్రంగా అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ బృందంలో పరిశ్రమలు, వ్యవసాయం, మున్సిపల్ శాఖలు, విద్యా సంస్థలు కలిసి పని చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. "రాష్ట్రంలో సర్క్యులర్ ఎకానమీ సృష్టి దిశగా ఇది మొదటి అడుగని గౌరవనీయ ముఖ్యమంత్రి గారు ఎల్లప్పుడూ పునర్వినియోగ ఆర్థిక వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ వస్తున్నారు. ఈ దిశగా జిల్లాలో సుస్థిర పర్యావరణం, పరిశ్రమలకు అనుకూలమైన ఎకో సిస్టమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాము" అని తెలిపారు. ప్రభుత్వం, పరిశ్రమల శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ద్వారా ఇప్పటికే పలు మార్గదర్శకాలు, ఉత్తర్వులు జారీ చేయబడ్డాయని పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో పెద్ద మొత్తంలో భూమిని గుర్తించి, సర్క్యులర్ ఎకానమీ పార్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. తిరుపతి జిల్లాలో ఇప్పటికే పెద్ద మొత్తంలో భూభాగాన్ని గుర్తించి ఒక సుస్థిరమైన సర్క్యులర్ ఎకానమీ పార్కును ఏర్పాటు చేసే చర్యలు చేపట్టాము. ఆగస్టు నెలలో గౌరవనీయ ముఖ్యమంత్రి గారు స్వచ్ఛ ఆంధ్ర%-%స్వచ్ఛ నగర్ కార్యక్రమం కోసం తిరుపతి నగరాన్ని సందర్శించినప్పుడు తూకివాకం వద్ద సమగ్ర వ్యర్థ నిర్వహణ కేంద్రాన్ని సందర్శించారని ఆ సందర్భంగా వ్యర్థం నుండి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, జీవ వాయు ఉత్పత్తి కేంద్రం, పదార్థ పునరుద్ధరణ కేంద్రం మరియు నిర్మాణ వ్యర్థ ప్రాసెసింగ్ కేంద్రం వంటి సదుపాయాలను చూపించామన్నారు. ఆ సందర్శనలో గౌరవనీయ ముఖ్యమంత్రి గారు తూకివాకాన్ని దీర్ఘకాలిక సమగ్ర "వ్యర్థం నుండి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం" మరియు "సర్క్యులర్ ఎకానమీ పార్క్"గా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఆ దిశగా చర్యలు ప్రారంభించబడినవని, రామాపురం ప్రాంతంలో వ్యర్థం నుండి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఇప్పటికే ఏర్పాటు చేయబడిందని అన్నారు. మరొక సర్క్యులర్ ఎకానమీ పార్క్ శ్రీకాళహస్తి%-%నాయుడుపేట రహదారి సమీపంలోని పోలి గ్రామం వద్ద ం విశాఖపట్నం%-%చెన్నై పరిశ్రమల కారిడార్ (%ఎజ×జ%) మార్గంలో ం ఏర్పాటు చేయాలనే ప్రణాళిక ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్లు, నాగేశ్వర రాజు, డి పి ఓ సుశీలాదేవి, జిల్లా మైన్స్ అధికారి బాలాజీ నాయక్ , సంబంధిత తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా టిడిపి ప్రభుత్వం వైపే..

**పార్టీ కోసం కష్టపడితే పదవులు వాటంత అవే వస్తాయి..**

**ఊపిరి ఉన్నంతవరకు చంద్రబాబు తోనే ఉంటాము...**

**ఉచిత విద్యుత్ 400 యూనిట్లకు పెంచేలా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతా..**

**టిడిపి రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు వైద్యం శాంతారామ్..**



తిరుపతి, అక్టోబర్ 15: రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా తెలుగుదేశం ప్రభుత్వం వైపే ఉన్నారని రాష్ట్ర రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం తెలిపారు. బుధవారం తిరుపతిలోని సిపిఎం కార్యాలయంలో రాష్ట్ర టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం అధ్యక్షులు వైద్యం శాంతారాం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైద్యం శాంతారాం మాట్లాడుతూ రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా ఐక్యంగా పోరాడితే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించుకోవచ్చునని చెప్పారు. ఈసారి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ లో నాయి బ్రాహ్మణులకు ఐదు మందికి చోటు కల్పించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మన నాయి బ్రాహ్మణ కులంలో ఎవరైనా కష్టంలో ఉంటే ఆదుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో కమ్యూనిటీ భవనాల కోసం కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చొరవ చూపుతామన్నారు. సెలూన్ షాపులకు ఇప్పుడు ఇస్తున్న 200 యూనిట్లకు మించి మరో 200 యూనిట్లు కు పెంచేలా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. తనకు పదవి ఉన్నా లేకపోయినా మన కుల అభివృద్ధి కోసం అహర్నిశలు పోరాడుతానని ఆయన పేర్కొన్నారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నిటిని ఇప్పటికే 90 శాతానికి పైగా నెరవేర్చిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తూ నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశమేనని చెప్పారు. దేవాలయాలలో పనిచేస్తున్న పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు 20000 నుండి 25 వేలకు పెంచిన ఘనత తో పాటు సెలూన్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇప్పటివరకు ఇస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1200 దేవాలయాలలో నాయి బ్రాహ్మణులకు పాలక మండలి లలో చోటు కల్పించడం జరిగిందన్నారు. బ్రాహ్మణులకు ఇచ్చిన అన్య హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చేలా చూడటమే తన లక్ష్యం అని చెప్పారు. నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన చాలావరకు హామీలన్నిటిని నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణులంతా ప్రత్యేక ధన్యవాదాలు చెప్పుకుంటున్నామని తెలిపారు. ఈనెల 18వ తేదీన నాయి బ్రాహ్మణుల ఆరాధ్య దైవం అయిన ధన్వంతరి జయంతిని విజయవాడలో ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు టిటిడి పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర క్షవ్రవృత్తిదారుల సంఘం అధ్యక్షులు గంగులప్ప, వాసు, నటరాజ, హుస్సేన్, కళ్యాణకట్ట ఉద్యోగ సంఘం నేత ప్రసాద్ రాష్ట్రంలోని 26 జిల్లాలకు చెందిన నాయి బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వివిధ హోదాలలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణ సంఘం నేతలు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి కేసులో హైకోర్టు తీర్పుపై సుప్రీం అసంతృప్తి

**బెయిల్ విచారణపై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు రద్దులి**

**ఆ తీర్పు ఆర్టికల్ 21ను ఉల్లంఘించడమే అవుతుందిలి**

**బెయిల్‌ను మెరిట్ ఆధారంగా విచారణ చేయాలని ఆదేశంలి**

**సుప్రీం కోర్టు తీర్పుతో చెవిరెడ్డికి లభించిన ఊరటలి**

తిరుపతి అక్టోబర్ 15 మనం న్యూస్:ఏపీ మద్యం అక్రమ కేసులో హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.. హైకోర్టులో బెయిల్ రద్దు పిటీషన్లు తేలేంత వరకు ఏసీబీ కోర్టులో బెయిల్‌పై విచారణ జరపరాదన్న తీర్పును సుప్రీంకోర్టు కొట్టేసింది.. బెయిల్ రద్దు, బెయిల్ పిటీషన్లను మెరిట్ ఆధారంగా నిర్ణయించాలని హైకోర్టుకు సూచించింది.. ఈ కేసులో వ్యక్తిగత స్వేచ్ఛ ఇమిడి వుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.. బెయిల్ కేసులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. బెయిల్ విషయంలో వెయిట్ చేయించాలనే అంశం మంచిది కాదని చెప్పిది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ను ఉల్లంఘించడమే అవుతుందని అభిప్రాయపడింది సుప్రీంకోర్టు. బెయిల్ రద్దు, బెయిల్ మంజూరు పిటీషన్లను మెరిట్ ఆధారంగానే నిర్ణయించాలని చెప్పింది. మద్యం అక్రమ కేసులో అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కేసుపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం చెవిరెడ్డి పిటీషన్‌ను విచారించింది. అక్రమ మద్యం కేసులో దాఖలైన బెయిల్ పిటీషన్లను విచారణ చేయవద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. బెయిల్ పిటీషన్లకు ప్రాధాన్యతను కల్పించి నిర్ణయం తీసుకోవాలని, వ్యక్తిగత స్వేచ్ఛతో ముడిపడిన బెయిల్ పిటీషన్లపై హైకోర్టు ఇలాంటి ఉత్తర్వులు ఇవ్వడానికి సహేతుకమైన అంశాలు ఏవీ తమకు కనిపించడం లేదని ధర్మాసనం తేల్చి చెప్పింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ఒక వ్యక్తి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడాలని, బెయిల్ అంశంలో దానిని తప్పక పాటించాలని సూచించింది. మద్యం అక్రమ కేసులో బెయిల్‌పై విడుదలైన మిథున్‌రెడ్డి బెయిల్‌ను రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం తరపున సిట్ అధికారులు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసియున్నారు. ఆ పిటీషన్‌లోని అంశాలను ఆధారంగా చేసుకుని నిర్ణయాలు తీసుకోవాలే కానీ మిథున్ రెడ్డి బెయిల్ పిటీషన్‌పై నిర్ణయం తీసుకునేంత వరకు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో పాటు మిగతా సహ నిందితుల బెయిల్ పిటీషన్లపై విచారణ చేయరాదన్న ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని సర్వోన్నత న్యాయ స్థానం హితవు పలికింది. దీంతో విజవాడ ఏసీబీ కోర్టులో చెవిరెడ్డి బెయిల్ పిటీషన్లపై గురువారం వాదనలు జరగనున్నాయి. ఆ వాదనలు ముగిసిన తరువాత అక్కడి న్యాయమూర్తి తమ నిర్ణయాన్ని ప్రకటించనున్నారు. ఈ కేసుతో బెయిల్ పిటీషన్లపై ఏపీ హైకోర్టుకు సర్వోన్నత న్యాయస్థానం ఒక కీలక సూచన చేసిందనే చెప్పవచ్చు.



## సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం పాలకమండలి సమావేశం

కార్వేటి నగరం మనం న్యూస్ అక్టోబర్ 15 : శ్రీ శ్రీ శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం నందు నూతన ఆలయ కమిటీ వారి పాలకమండలి ప్రథమ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అజెండా, ఆలయ అభివృద్ధికి కావలసినటువంటి వివిధ అవసరాలను గుర్తించడం వాటిని సాకారం చేసుకోవడానికి కావలసిన ప్రణాళికను సిద్ధం చేసుకోవడం జరిగింది. స్వామి వారి నిత్య కైకర్యాలకు సంబంధించిన మరియు ఆలయ దర్శన సమయాలను, అభిషేక సమయాలను నిర్ణయించడం అయినది. ఇక మీదట భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు అందించడం మరియు ఆలయాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే ఈ పాలకమండలి ప్రధాన ఉద్దేశం గా నిర్ణయించడమైనది. ప్రత్యేకంగా మంగళవారం స్వామివారి పూజకు మరియు షష్టి, కృతిక రోజుల్లో స్వామివారి పూజకు విశేషమైన ప్రాశస్తం ఉన్నది. కావున ఆసక్తి ఉన్నవారు ఆ రోజులలో స్వామివారికి ఉభయ దాతలుగా ఏర్పడి స్వామివారి సేవ చేసుకునే అవకాశాన్ని పొందాలనే ఆలోచన ఉన్నవారు, ఈ విధంగా మీ యొక్క సహాయ సహకారాలు ఆలయాభివృద్ధికి అందించాలని పాలకమండలి, భక్తులకు ఆహ్వానం ఇచ్చారు. ఈ కార్యక్రమంనకు ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ రామిశెట్టి రాజశేఖర్ ఈవో శ్రీ కృష్ణ నాయక్ మరియు సభ్యులు శ్రీమతి సెల్వి, శ్రీమతితులసి,శ్రీమతి అమరావతి, శ్రీ గోవిందస్వామి, శ్రీ రాధాకృష్ణ,శ్రీ వినయ్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆలయ కమిటీ నూతన చైర్మన్ రామిశెట్టి రాజశేఖర్ తెలియజేశారు

## కాంగ్రెస్ పై ప్రజల్లో ఆదరణ పెరుగుతోంది.

**తలపా దామోదరం రెడ్డి**



శ్రీకాళహస్తి, అక్టోబర్ 15,మనం న్యూస్. ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమం ఏర్పేడు మండలం, పల్లంపేట గ్రామం లో బుధవారం కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని ఓట్ చోర్ గద్దిచోడ్ కార్యక్రమానికి ప్రజల్లో విశేషమైనటువంటి స్పందన లభిస్తుందని రానున్న రోజులు కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జనార్ధన రెడ్డి, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోని, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, చరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎం కళాశాలలో చిత్రలేఖనం పోటీ విజేతలు ఎంపిక.




శ్రీకాళహస్తి, అక్టోబర్ 15,మనం న్యూస్.ఎంజీఎం కళాశాలలో చిత్ర లేఖనం పోటీ విజేతలను ఎంపిక చేశారు. కాంపిటీషన్ లో భాగంగా విద్యార్థులు వేసిన చిత్రలే ఖనం ద్వారా ఎంపిక కార్యక్రమం బుధవారం నిర్వహిం చారు. ఈ ఎంపికలో టీ.లిఖిత జూనియర్ ఎంపీసీ డబల్ ఐకాన్ మొదటి బహుమతి గెల్చుకుంది. కే.ధనుశ్రీ సీనియర్ బైపిసి రెండో బహుమతి మరియు వి. మీనాక్షి జూనియర్ ఎంఈసి మూడవ బహుమతి గెలుచుకున్నారు. ఈ బహుమతులను ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య చేతుల మీదుగా అందజేశారు. ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య మాట్లాడుతూ ఇలాగే ముందు ముందు మరెన్నో బహుమతులు అందుకోవాలని దానికి కావాల్సిన మేధాసంపత్తిని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఎంజిఎం గ్రూప్ కాలేజీ ప్రిన్సిపల్ వి ఎస్ రత్నం, న్యాయ నిర్ణేయతలు పాల్గొన్నారు.

## ఆలయంలో ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ తనిఖీలు



శ్రీకాళహస్తి, అక్టోబర్15,మనం న్యూస్, శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో బుధవారం నాడు ఆంధ్ర ప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ ఆర్.కృష్ణయ్య ఆలయ పరిసరా లను పరిశుభ్రతను పర్యవేక్షించారు. దేవస్థానం వారు పర్యావరణ పరరక్షణలో భాగంగా చేపడుతున్న ఆలయ పరిసరాల నుంచి వెలువడే వ్యర్థాలతో సేంద్రీయ ఎరువులను తయారు చేయు యంత్రాలను పరిశీలించి, ఆలయ అధికారులకు పలు సూచనలు సూచించారు. ఈ తనిఖీలో కార్యనిర్వాహణాధికారి బాపిరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## 2వాహనాలుతో సహా రూ.25లక్షల విలువ గల ఎర్రచందనం స్వాధీనం



చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 15మనం న్యూస్: తిరుపతి జిల్లా అటవీ క్షేత్ర అధికారి వివేక్ కు అందిన ముందస్తు సమాచారం మేరకు అప్రమత్తమైన భాకరాపేట చామల రేంజ్ అటవీ శాఖ అధికారి వెంకటరమణ తన సిబ్బందితో దాడులు చేపట్టగా రూ.25లక్షల రూపాయల విలువగల ఎర్రచందనాన్ని 2 వాహనాలతో సహా స్వాధీనం చేసుకున్నారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఫారెస్ట్ రేంజర్ వెంకటరమణ మాట్లాడుతూ 14వ తేదీ మంగళవారం ఎర్రవారిపాలెంమండలం బోడేవాండ్లపల్లి సమీపంలోను, 15వ తేదీ ఉదయం చిన్నగొట్టిగల్లు పంచాయతీ వలసారెడ్డి పల్లి సమీప ప్రాంతంలోను ఎర్రచందనంతో అక్రమ రవాణాకు పాల్పడుతున్న 2వాహనాలను వెంబడింపగా పట్టుబడినట్లు తెలిపారు . పట్టుబడిన 165కేజీ ల బరువు గల 15ఎర్రచందనం దుంగల విలువ 2వాహనాలతో సహా 25లక్షలు రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ దాడులలో ఎఫ్ బి ఓలు రాజేష్ కుమార్, ప్రదీప్ చంద్, నిఖిల్ సదాశివయ్య రవి డ్రైవర్ శంకర్ రోహిత్ ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ వెంకటరమణ మాట్లాడుతూ ఎర్రచందనం అక్రమ రవాణా చట్ట రీత్య నేరమన్నారు. ఎర్రచందనం సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు.

## మహ్మద్ భాషాకు రూ.15 వేలు సాయం

**తిరుపతి కార్పెంటర్స్ సంక్షేమ సంఘం**



తిరుపతి అక్టోబర్ 14 మనం న్యూస్ : ప్రమాదవ శాత్తు కాలు విరిగి చికిత్స పొందుతున్న కార్పెంటర్ మహ్మద్ భాషాకు తిరుపతి కార్పెంటర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేవీ.రత్నం ఆచారి, ఎలిగారం కృపాచారి మాట్లాడుతూ కార్పెంట్ వృత్తి జీవనాధారంగా కుటుంబాన్ని పోషిస్తున్న కార్పెంటర్ ప్రమాదవ శాత్తు కాలు విరిగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పెంటర్ మహ్మద్ భాషాకు తమ వంతు ఆదరణ కల్పించే లక్ష్యంగా సంఘం ద్వారా ఆర్థిక సాయం అందించామని తెలిపారు. కార్పెంటర్ల సంక్షేమమే లక్ష్యంగా సంఘం నిరంతరం పని చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కార్పెంటర్ భాషాను పరామర్శించి వారికి భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం అందించిన వారిలో కార్పెంటర్స్ సంక్షేమ సంఘం కోశాధికారి జి.దేవరాజు తదితరులు పాల్గొన్నారు ..

## అశ్వని హాస్పిటల్ సీజ్ చేసిన డిఎంహెచ్వో.




పీలేరు అక్టోబర్ 15 మనం న్యూస్. పీలేరు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల ప్రకారం గ్రీవెన్స్ డే లో బాధితులు ఇచ్చిన విన్నపాలు ఆధారంగా పీలేరుఎస్వి డీలక్స్ రోడ్ లో ఉన్న అశ్విని హాస్పిటల్లో జిల్లా డి ఎం హెచ్ ఓ లక్ష్మీ నరసయ్య, డెమో అధికారిని దేవశిరోమణి,శివప్రతాప్ నాయక్ వెంకటే సీ సీ, బృందం బుధవారం హాస్పిటల్ ను తనిఖీ చేయగా హాస్పిటల్లో భవనానికి ఫైర్ సేఫ్టి అనుమతులులేవని ఆసుపత్రి బిల్డింగ్ అనుమతులు లేకపోవడం వల్ల ఉదయం నుండి సాయంత్రం వరకు నాటకీయ పరిణామాల మధ్య హాస్పిటల్ ను సీజ్ చేయడం జరిగిందని టీఎంహెచ్వో తెలిపారుమళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకుంటే అనుమతులు ఇస్తామని అన్నారు. రెవెన్యూ అధికారులు పోలీస్ సిబ్బంది సమక్షంలో హాస్పిటల్కు సీజ్ చేశారు.డాక్టర్ స్రవంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బిల్డింగ్ ఫైర్ సేఫ్టి హాస్పిటల్ బిల్డింగ్ అనుమతులుకోసం దరఖాస్తు చేసుకున్నామని త్వరలో బిల్డింగ్ డామేజ్ చేసి ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకుంటామని వారిని కోరినట్లు హాస్పిటల్ సీజ్ చేయకముందు డాక్టర్ తెలిపారు.

## పుగనూరులో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు




పుంగనూరు అక్టోబర్ 15 మనం న్యూస్పుంగనూరు పట్టణంలో గల ఎంసీవి కళాశాల నందు అబ్దుల్ కలాం 94వ జన్మదిన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జాతీయ నాయకుడు చల్లపల్లె నరసింహ రెడ్డి, %ణతీ%. సేతు నల్లస్వామి, ప్రభాకర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ ,%ూూ×% అశ్వర్థ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం ట్రస్ట్ వ్యవస్థాపకుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అబ్దుల్ కలాం నిదర్శనంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ప్రపంచవ్యాప్తంగా భారత్ రత్న, పద్మ విభూషణ్, పద్మభూషణ్ వంటి ఉన్నత అవార్డులు అందుకున్న ఘనత అబ్దుల్ కలాం కి ఉన్నదని కొనియాడారు. బిజెపి జాతీయ నాయకుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని రుజువు చేసిన వ్యక్తులలో అబ్దుల్ కలాం ఒకరిని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అబ్దుల్ కలాం స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం సి వి కళాశాల యాజమాన్యం రామకృష్ణ, అబ్దుల్ కలాం ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహులు, కృపాకర్, విపిఎస్ నాగరాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా బాణసంచా అమ్మరాదు

**బాణాసంచా విక్రయించే వారికి కఠినచర్యలు తప్పవు: ఎస్ ఐ భక్తవత్సలం**



రామచంద్రాపురం: మండలంలో అనుమతులు లేకుండా అనుమతులు లేకుండా బాణసంచా అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ భక్తవత్సలం అన్నారు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై పాత్రికేయులతో మాట్లాడుతూ తప్పనిసరిగా లైసెన్స్ దారులు బాణసంచా విక్రయించాలని అన్నారు బాణసంచా తల్లిదండ్రుల పర్యవేక్షణలోని పిల్లలు పేల్చాలని సూచించారు ప్రమాదాల నివారణకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు బాణసంచా విక్రయాలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు.

## ఆక్రమణకు గురైన చెరువు పరంబోకు స్వాధీనం చేసుకున్న తాసిల్దార్



శాంతిపురం మండలం అక్టోబర్ 15 మనం న్యూస్: మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో ఆక్రమణకు గురైన ఆవులకుంట చెరువు పరంబోకు భూమిని బుధవారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శాంతిపురం మండల తాసిల్దార్ శివయ్యకు అందిన సమాచారం మేరకు సర్వే నిర్వహించి ఆక్రమణకు గురైన భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఆరిముత్తనపల్లి రెవెన్యూ ఎల్పిఎం నెంబర్ 396, ( సర్వే నంబరు 45/3) 1.08 సెంట్ల విస్తీర్ణం చెరువు పోరంబోకు ఆక్రమణకు గురైనట్లు గురైనట్లు గుర్తించామన్నారు. ఆక్రమించిన వారికి నోటీసులు జారీ చేశారు. ఆక్రమిత స్థలంలో తాసిల్దార్ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ శివయ్య మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ అవార్డు గ్రహీతలకు సన్మానించిన నాయకులు



శాంతిపురం మండలం అక్టోబర్ 15 మనం న్యూస్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ స్వచ్ఛ గ్రామ పంచాయతీ అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం 15.10.2025 వ తేది కెనమాకులపల్లె గ్రామ సచివాలయము నందు అవార్డు గ్రహీతలకు మండలములోని ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భముగా ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు విజన్ మేరకు శాంతీపురం మండలములోని అన్ని గ్రామాలను చెత్తరహిత గ్రామాలుగా తీర్చిదిద్ది స్వచ్ఛ శాంతీపురమే లక్ష్యముగా పనిచేస్తామని,ప్రభుత్వ విప్ మరియు శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్,చిత్తూరు జిల్లా కలెక్టరు మరియు కడ ప్రాజెక్టు డైరెక్టరు వారి పర్యవేక్షణలో స్వచ్ఛ శాంతీపురముగా తయారు చేస్తామని తెలిపారు. ఈ సందర్భముగా మాజీ శాసనమండలి సభ్యులు గౌనివారి శ్రీనివాసులు మాట్లాడుతూ అధికారులు,ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా కలిసి మండలమును అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. అలాగే అవార్డు గ్రహీతలైన సర్పంచు ఎ.వి.జయరాం మరియు పంచాయతీ కార్యదర్శి స్వాతి మరియు ఎంపీడీవో ను ప్రజా ప్రతినిధులు,అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఉదయ్ కుమార్, మాజీ మండల టిడిపి అధ్యక్షులు విశ్వనాథ నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ చంద్ర శేఖర్,యూనిట్ ఇంచార్జ్ రాజేంద్ర, కెనమాకులపల్లె పంచాయతీ టిడిపి అధ్యక్షులు పలువురు ప్రజా ప్రతినిధులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కనియూరు మఠాధిపతి శ్రీ విద్యావల్లభ తీర్థ స్వామీజీ టీటీడీ చిన్న మర్యాద



తిరుమల,అక్టోబర్ 15,మనం న్యూస్:కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని కర్ణాటక రాష్ట్రం, ఉడుపి జిల్లాలోని శ్రీ కనియూరు మఠాధిపతి శ్రీ విద్యావల్లభ తీర్థ స్వామీజీ బుధవారం ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయం అనంతరం స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ముందుగా శ్రీవారి ఆలయం మహాద్వారం వద్దకు చేరుకున్న శ్రీ విద్యావల్లభ తీర్థ స్వామీజీకి టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆలయ చిన్న మర్యాదలతో ఇస్తికపాల్ స్వాగతం పలికి ఆలయం మహాద్వారం గుండా ఆలయం లోనికి తీసుకొని వెళ్లి స్వామివారి దర్శనం ఏర్పాట్లు చేశారు. ఆలయం లోనికి ప్రవేశించిన శ్రీ విద్యావల్లభ తీర్థ స్వామీజీ ముందుగా ఆలయంలోని ధ్వజస్తంభానికి నమస్కరించుకొని స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు డీపీ అనంత, ఆలయ పేష్కార్ రామకృష్ణ, శ్రీవారి ఆభరణాల ( బొక్కసం ) ఇన్‌ఛార్జ్ గురురాజ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ ను కలిసిన జిల్లా జేశాప్ క్రికెట్ జట్టు




తిరుపతి, అక్టోబర్ 15మనం న్యూస్ :జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జేశాప్) తిరుపతి, చిత్తూరు ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు బుధవారం సాయంత్రం నగరపలక సంస్థ కమిషనర్ మౌర్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ - 2025 విజేతగా నిలిచిన ఉమ్మడి తిరుపతి, చిత్తూరు జిల్లా జట్టును అభినందించారు. టోర్నీలో రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి పాల్గొన్న 16 జట్లలో తిరుపతి జిల్లా జట్టు ఛాంపియన్స్ గా నిలవడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆమె తెలిపారు. అడిగిన వెంటనే జిల్లా జట్టుకు తన సహాయ సహకారాలు అందించిన కమిషనర్ కు జేశాప్ జిల్లా నాయకులు జిల్లా జట్టు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేశాప్ జిల్లా అధ్యక్షులు విజయ్ యాదవ్,ప్రధాన కార్యదర్శి హరిబాబు, జిల్లా జట్టు కెప్టెన్ శ్రీనివాసులు, క్రీడాకారులు మనోహర్, జగదీష్, సురేష్, శేఖర్, తుకారం, సతీష్,శ్రీనివాసులు, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## వాయు లింగేశ్వవాయులింగేశ్వరుని సేవలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్.

శ్రీకాళహస్తి, అక్టోబర్ 15,మనం న్యూస్, ప్రముఖ పుణ్యక్షేత్రమైన జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని బుధవారం నాడు పి.కృష్ణయ్య, ఐఏఎస్ రిటైర్డ్, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ వారు దర్శనార్థం విచ్చేసినారు. ఆలయ అధికారులు వారిని సాదరంగా ఆహ్వానించి వారికి రాహుకేత పరిహార పూజలు అంతరాలయ దర్శనము, మేధా గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేద పండితుల చేత వేద ఆశీర్వచనము ఏర్పాటు చేయడమైనది. తదుపరి స్వామి అమ్మ వార్ల చిత్రపటాన్ని మరియు తీర్థప్రసాదాలను అందజేశారు. సదరు కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ ఏఈఓ, విద్యాసాగర్ రెడ్డి,పర్యవేక్షకులు నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపీఆర్ఓ రవి పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ అడుగు చారిత్రాత్మకం

**టెక్ ప్రపంచంలో సరికొత్త అధ్యాయం**

**తంబళ్లపల్లె నియోజకవర్గ నాయకులు నసరుద్దీన్ హర్షం**



కురబలకోట, అక్టోబరు 15, మనం న్యూస్:ఆంధ్రప్రదేశ్ టెక్ రంగంలో మరో చరిత్రాత్మక ఘట్టం సాక్ష్యం కానుంది. విశాఖపట్నంలో గిగావాట్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఢిల్లీలో గూగుల్‌తో చారిత్రక ఒప్పందం కుదుర్చుకున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆనందం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, మండల టిడిపి కీలక మైనారిటీ నాయకుడు ముదివేడు నసరుద్దీన్ మాట్లాడుతూ ఇది టెక్ ప్రపంచంలో ఏపీకి చారిత్రాత్మక రోజుగా నిలుస్తుంది. ఈ ఒప్పందం రాష్ట్ర డిజిటల్ హబ్ ప్రతిష్ఠను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తుందన్నారు. విశాఖలో గూగుల్ అడుగు పెట్టడం రాష్ట్రానికి గర్వకారణమని నసరుద్దీన్ వెల్లడించారు. డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ఇది కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తుందన్నారు. గ్లోబల్ టెక్ మ్యాప్‌పై ఆంధ్రప్రదేశ్ మరింత బలంగా నిలవడానికి ఇది మైలురాయిగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## నూతన వెన్ సన్ బస్సును ప్రారంభించిన.. ఎమ్మెల్యే డాక్టర్ వీ.ఎం థామస్




ఎస్ఆర్ పురం అక్టోబర్ 15 మనం న్యూస్... బలిజ కండిగ టు బెంగళూరు నూతన వెన్ సన్ బస్సును ప్రభుత్వ విప్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ప్రారంభించారు.. బుధవారం గంగాధర్ నెల్లూరు మండలం అల్లి ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి జండా ఊపి ప్రారంభించి అనంతరం నూతన బస్సును ఎమ్మెల్యే డాక్టర్ థామస్ డ్రైవింగ్ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి మహానగరం బెంగళూరులో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో పాలసముద్రం మండలం గంగాధర్ నెల్లూరు మండలం చెందిన చాలామంది బెంగళూరులో స్థిరపడ్డారు వీరి కోసం ప్రత్యేకంగా సొంత గ్రామాల నుంచి బస్సు ఏర్పాటు చేయడం వారికి ఎంతో ఉపయోగం.. అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రకృతి షెల్టర్ చైర్మన్ పాలసముద్రం టిడిపి యువ నాయకుడు తాళ్లూరి శివ , పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమ నాయుడు యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ మహేష్ నాయుడు దేవపత్ని ధనుంజయ నాయుడు పాలసముద్రం మండలం టిడిపి మహిళా నాయకురాలు ఇందిరమ్మ మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాసు జనసేన ఇన్చార్జి యుగంధర్ బిజెపి ఇన్చార్జ్ రాజేంద్రన్, సాఫ్ట్వేర్ బాలు పైనేని మురళి ప్రసాద్ దేవపత్ని కిరణ్ ఆర్ముగం బుజ్జి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## వైజాగ్ లో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన నూతన అధ్యాయం.


**రాష్ట్ర జంగమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వాసునూరి చంద్రశేఖర్.**



కలికిరి అక్టోబర్ 15 మనం న్యూస్ :ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి ఫలితంగా కూటమి ప్రభుత్వం 15 నెలల పరిపాలన కాలంలో గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖపట్నం లో ఏర్పాటు కు అడుగులు పడ్డాయని ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన నూతన అధ్యాయమని రాష్ట్ర జంగమ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వాసునూరి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు అన్ని రంగాల్లో అభివృద్ధి లో పరుగులు పెడుతుందనడానికి గూగుల్ క్లౌడ్ డేటా సెంటర్ ఏర్పాటే నిదర్శనమన్నారు. విశాఖపట్నం నగరానికి గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు తో ఏఐ హబ్, సబ్ సీ కేబుల్ నెట్వర్క్, డేటా సెంటర్ ద్వారా అంతర్జాతీయ కనెక్టివిటీ కేంద్రం గా ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువు గా మారనుందని తెలిపారు. యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా వడి వడి గా అడుగులు పడుతున్నాయని తెలిపారు. ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టిని వైజాగ్ వైపే చూస్తోందని అన్నారు. గూగుల్ క్లౌడ్ ఒప్పందం తో ఐటీ రంగానికి కాక వ్యవసాయం, విద్య, వైద్యం, ఉద్యోగ కల్పనకు దోహదపడుతుందన్నారు.

# అట్టహాసంగా సూపర్ సిక్స్ సూపర్ జిఎస్టి విజయోత్సవ బహిరంగ సభ...

**ఘనంగా సింగల్ విండో త్రి మెన్ కమిటీ మండల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం**



గుడిపాల అక్టోబర్ 15 మనం న్యూస్ సూపర్ సిక్స్ సూపర్ హిట్ సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమ బహిరంగ సభను బుధవారం మండల కేంద్రంలో వేలాదిగా తరలివచ్చిన మహిళలు పార్టీ కార్యకర్తల నడుమ అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించగా సూపర్ జీఎస్టీతో ధరలు తగ్గించడం జరిగిందని ఆయన తెలిపారు రాష్ట్ర ప్రధాని జిఎస్టి స్లాబ్ లో తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ దేశంలోని మొదటిసారిగా అసెంబ్లీలో ప్రవేశపెట్టి సూపర్ జిఎస్టి విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు గత ప్రభుత్వం అన్ని ధరలు పెంచి ఉచితల పేరుతో కాలక్షేపం చేసిందని అయితే కూటమి ప్రభుత్వం పన్నులు తగ్గించి ప్రజలకు లాభం చేకూర్చిందన్నారు అదేవిధంగా సూపర్ సిక్స్ హామీలో భాగంగా ఇప్పటికే తల్లికి వందనం ఉచిత గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ఆటో డ్రైవర్లకు సాయం ఈ విధంగా ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందని తెలిపారు నారా చంద్రబాబు నాయుడు సారాధ్యంలో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ అభివృద్ధి రెండు అందుతున్నాయని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరుగుతుందని కావున మహిళలంతా కూడా కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు అనంతరం కార్యక్రమంలో భాగంగా గుడిపాల మండల పార్టీ అధ్యక్షుడుగా సుబ్రహ్మణ్యం నాయుడు ఉపాధ్యక్షుడిగా ధన సింగ్ ప్రధాన కార్యదర్శిగా బాలసుబ్రమణ్యం ఇతర సభ్యులు అనుబంధ కమిటీలు ప్రమాణ స్వీకారం చేశారు సింగల్ విండో చైర్మన్ గా ప్రతాప్ నాయుడు సభ్యులుగా హరి సెల్విగురునాథం ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్ మేయర్ అముద చూడ చైర్మన్ హేమలత మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు వైవి రాజేశ్వరి మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు ఎంపీడీవో శిరీష నాయకులు దీప శ్రీ అనిల్ కుమార్ సుమతి మురళి హేమాద్రి నాయుడు పీటర్ తుమ్మల లలిత మరియు అధిక సంఖ్యలో మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు